రాజ్యాంగ పుస్తకం ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాజ్యాంగ తెలుగు పుస్తకం ఆవిష్కరణ

హనుమకొండ, నవంబర్ 26: తెలుగులోకి అనువదించిన భారత రాజ్యాంగ పుస్తకాన్ని మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హనుమకొండలోని నివాసంలో ఆవిష్కరించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సమాంతర బుక్‌హౌస్ ఎడిటర్ వరుణ్‌కుమార్, సభ్యులు తెలుగులోకి అనువదించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందీప్, సభ్యులు జట్టి విక్రమ్, సందీప్, రాజేందర్, వెంకటేశ్, సుంకరి కల్యాణ్ తెలుగు పుస్తకాన్ని ఎర్రబెల్లికి బహూకరించారు.

విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు

సీపీ అంబర్ కిషోర్ ఝా

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

పరకాల, నవంబర్ 26: పోలీసులు విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని, బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. పట్టణంలోని ఏసీపీ కార్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు. కార్యాలయం ఆవరణలో మొక్క నాటారు. డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో సమావేశమై కేసుల వివరాలు, నిందితుల అరెస్టు, దర్యాప్తు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులు, ఇతర కేసులకు రికార్డులను పరిశీలించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. నేరాల కట్టడికి పోలీసులు మరింత కృషి చేయాలని, పోలీస్ స్టేషన్‌లతోపాటు బ్యాంకులు, కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేరం జరిగిన వెంటనే స్పందించాలని, చట్టాలను అతిక్రమించే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఫిర్యాదులు చేసేందుకు వచ్చే వారితో మర్యాదగా నడుచుకోవాలని, సహనంతో ఫిర్యాదులను పరిశీలించాలని సూచించారు. ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ కిషోర్‌కుమార్, సీఐ క్రాంతికుమార్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు,

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలి

మాట్లాడుతున్న పల్లెపాడు దామోదర్

నయీంనగర్, నవంబర్ 26 : ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని ఆలిండియా కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. మంగళవారం హనుమకొండ రాంనగర్‌లో జిల్లా వినియోగదారుల సంఘం జాతీయ పాల దినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్య సదస్సు నిర్వహించారు. తొలుత సంబంధిత కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పలు పాల ఉత్పత్తులు అమ్ముడవుతున్నాయని, కొన్ని నాసిరకం, కల్తీ ఉన్నాయని తెలిపారు. ఫౌడర్, యూరియాతో పాలను కృత్రిమంగా చేసి వినియోగదారులను మోసం చేస్తున్నారన్నారు. కల్తీ లేకుండా ప్రభుత్వం పాల ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని కోర్నారు. న్యాయవాది మల్యాల మనోహర్, సంఘ సభ్యులు చంద్రశేఖర్, కవి రాజ్, సతీశ్, ఇందిరా, జ్యోత్స్న, నరేశ్, మంజుల పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

మాట్లాడుతున్న మేయర్ సుధారాణి

వరంగల్, నవంబర్ 26: వరంగల్ నగరాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మేయర్ గుండు సుధారాణి కోరారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన 16వ ఆర్థికసంఘం సమావేశంలో మేయర్ నగరాభివృద్ధిపై మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ నగరానికి ప్రకటించిన అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీకి రాష్ట్ర ప్రభుత్వం రూ. 4,170కోట్లు ఇస్తుండగా స్ట్రామ్ వాటర్, ఇతర డక్ట్‌ల నిర్మాణానికి 16వ ఆర్థికసంఘం నుంచి రూ.5వేల కోట్లు మంజూరు చేయాలని కోరారు. రోజూ 450 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందని, ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త శుద్ధిచేయాల్సి ఉన్నందున సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్‌లో భాగంగా రూ.100కోట్లు మంజూరు చేయాలని, అలాగే వనమహోత్సవాల నిర్వహణకు చెరువుల పరిరక్షణ కోసం టైడ్ కాంపోనెంట్‌లో నగరానికి నిధులు కేటాయించాలని కోరారు.

పదో తరగతి స్టడీ మెటీరియల్ అందజేత

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న సభ్యులు

కాజీపేట, నవంబర్ 26: పట్టణంలోని 48వ డివిజన్ పరిధి దర్గా కాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక హండ్రెడ్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు ఎంఎన్ ఎన్ స్వామి అధ్యక్షతన మంగళవారం స్టడీ మెటీయల్‌ను అందజేశారు. హండ్రెడ్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ నిర్వాహకుడు రాధాకృష్ణ, సభ్యులు సత్యనారాయణ, ఆడెపు రాజన్‌బాబు, రవిప్రసాద్, రామచందర్, భీమన్న, బోయ చందు, అడ్డగట్ల విజయ్, నాగార్జున, రమేశ్ పాల్గొన్నారు.

CHANGE OF REGISTERED OFFICE ADDRESS

SABIO INFOTECH PRIVATE LIMITED, a Private Limited Company, registered under the Companies Act, 2013, bearing Corporate Identity Number (CIN): **U72900AP2017PTC104910.**
We hereby notify that the Registered Office of SABIO INFOTECH PRIVATE LIMITED has been shifted to a new address with effect from **26-04-2024.** The new address is as follows.
New Registered Office Address:
1734 Metro Pillar, Beside Big C Mobile Store, V Square building 2nd floor, Madhapur, Hyderabad, Ranga Reddy (D), Hyderabad-500033.
All future correspondence should be sent to the new address. Kindly update your records accordingly.
For and on behalf of the Board of Directors,
SABIO INFOTECH PRIVATE LIMITED
Sd/- **NARAINAIN ADAVALA** Managing Director

VAAGDEVI PHARMACY COLLEGE AUTONOMOUS
(Sponsored by Viswambhara Educational Society)
Approved by PCI, Affiliation to JNTUH
P.O. Bollikunta, Warangal-506 005 (Telangana State).
Cell: 7799096969
email: principalpharmacy@vaagdevi.edu.in, vaagdevipharmacy@gmail.com

NOTIFICATION FOR FACULTY RECRUITMENT PROFESSORS, ASSOCIATE PROFESSORS & ASSISTANT PROFESSORS

Faculty Positions in the following Departments
Pharmaceutics, Pharm. Analysis / Chemistry, Pharmacy Practice, Pharm.D, Pharmacology & Pharmacognosy
ELIGIBILITY & PAY SCALE: AS PER PCI NORMS
Interested Candidates may attend along with their resumes and original certificates, Pan, Aadhar, Three Pass port size photos on or before 29-11-2024.
Date: 26-11-2024 **Sd/- Secretary & Correspondent**
WWW.VAAGDEVIPHARMACYCOLLEGE.COM

90వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోల్లే లక్ష్యం

భీమదేవరపల్లి మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

భీమదేవరపల్లి, నవంబర్ 26: మండలంలో మంగళవారం కలెక్టర్ ప్రావీణ్య విస్తృతంగా పర్యటించారు. కొత్తపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో 120 కొనుగోలు కేంద్రాల్లో 34వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రూ. 47.6కోట్లు రైతులకు చెల్లించినట్లు వెల్లడించారు. మిగతా రూ.30కోట్లు రెండు రోజుల్లో అందజేస్తామని పేర్కొన్నారు. 90వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో కులగణన సర్వేను పరిశీలించారు. కులగణన చేసిన పత్రాలను డేటా ఎంట్రీ చేయడాన్ని పర్యవేక్షించారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఆదేశించారు. ముల్కనూరులోని మోడల్‌స్కూల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో కావాల్సిన మౌలిక సదుపాయాల గురించి ప్రిన్సిపాల్ రెహమాన్ వివరించారు. ఇప్పటికే పాఠశాలలో రూ.30లక్షలతో చేస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. 9వ తరగతిలో విద్యార్థులకు బోధించారు. పాఠశాలలో వంట గదిని పరిశీలించి కిటికీలకు గ్రిల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. డీఈవో వాసంతి, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో వీరేశం, పంచాయతీ కార్యదర్శులు జంగం పూర్ణచందర్, మెట్టు సురేందర్ పాల్గొన్నారు.

ముల్కనూరు మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

సుందరీకరణ పనుల పరిశీలన

ఎల్కతుర్తి: ఎల్కతుర్తి చౌరస్తా సుందరీకరణ పనులను కలెక్టర్ ప్రవీణ్య మంగళవారం పరిశీలించారు. ఎల్కతుర్తి చౌరస్తా ఆధునీకరణకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల నిధులు విడుదల చేసిన విషయం విధితమే. పనులు చేపట్టగా కలెక్టర్ కుడా అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. బస్టాండ్, రోడ్డుకు ఇరువైపులా చేపట్టే పనులపై ఆరా తీసి అధికారులకు పలు సూచనలు చేశారు. వాహనాలు తిరిగేందుకు బారికేడ్లు పెట్టి ట్రయల్ నిర్వహించాలని ఎస్సై గోదారి రాజుకుమార్‌కు చెప్పారు. కుడా అధికారుల మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డుకు మార్కింగ్‌లు నిర్ణయించాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ అధికారి అజీజ్ రెడ్డి, కుడా ఏపీవో రామ రవీందర్, ఈఈ భీమ్‌రావు, డిప్యూటీ ఈఈ రఘు, ఏఈఈ వరుణ్, తహసీల్దార్ జగత్‌సింగ్, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సుకినె సంతాజీ, రమేశ్, అంబాల శ్రీకాంత్, ముప్పు మహేందర్ పాల్గొన్నారు.

క్రైమ్ అడిషనల్ డీసీపీగా ప్రభాకర్

సుబేదారి, నవంబర్ 26: వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ విభాగం డీసీపీగా ఆర్.ప్రభాకర్‌రావు నియామకమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం 30మంది అడిషనల్ ఎస్పీలను (అడిషనల్ డీసీపీ) బదిలీ చేసింది. అందులో అసిఫాబాద్ అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న ఆర్ ప్రభాకర్‌రావు వరంగల్ పోలీసు కమిషనరేట్ క్రైమ్ అడిషనల్ డీసీపీగా నియాకమయ్యారు.

సిద్ధేశ్వరుడికి అన్నపూజ

హనుమకొండ, నవంబర్ 26: హనుమకొండ పద్మాక్షికాలనీ సిద్ధేశ్వరాలయంలో కార్తీకమాసోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఏకాదశి తిథి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి సిద్ధేశ్వరుడికి అభిషేకాలు చేశారు. స్వామి వారికి ఆలయ అర్చకుడు సిద్ధేశుడి సురేష్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిద్ధేశ్వరుడికి అన్నపూజ చేసి, కాశ్మీర ఫలం (ఆపిల్స్)తో అలంకరించారు.

టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

కమలాపూర్, నవంబర్ 26: మండలంలోని గూడూరుకు చెందిన నన్నెబోయిన తిరుపతి తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో ఈనెల 25న నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఆయన నడికూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. టీపీటీఎఫ్ మండల నాయకులు రాజు, భాస్కర్, భిక్షపతి, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

సుబేదారి, నవంబర్ 26: వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ విభాగం పోలీసులు, హనుమకొండ పోలీసులు సంయుక్తంగా మంగళవారం గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. బొక్కలగడ్డ – డబ్బాలు రోడ్డులో హరీశ్ రాజ్‌పుత్ కిరాణంలో రూ.40వేల 900 విలువైన గుట్కాప్యాకెట్లు పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 20మందికి జరిమానా

సుబేదారి, నవంబర్ 26: హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం డ్రైంక్ అండ్ డ్రైవ్‌లో 20మది పట్టుబడ్డారు. వీరందరికి రూ.20,800 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి.సీతారెడ్డి తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఐదుగురికి రూ.2500 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

రైతులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి

పరకాల, నవంబర్ 26: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులకు కలిగించొద్దని అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి నిర్వాహకులకు సూచించారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలోని కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలోని ఇబ్బందులు, కొనుగోలు తీరు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులు పెడితే నిర్వాహకులపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్డీవో నారాయణ, ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనుగోళ్ల ఎంట్రీ జాప్యంపై ఆగ్రహం

శాయంపేట: మండలంలోని జోగంపల్లి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి కొనుగోళ్ల ఎంట్రీ జాప్యంపై సెంటర్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జోగంపల్లి, పెద్దకోడెపాక కొనుగోళ్లను మంగళవారం తనిఖీ చేశారు. జోగంపల్లిలో కొందరు రైతులు తమకు సన్న వడ్లకు బోనస్ రాలేదని తెలియజేయగా ఏఈఓ, సెంటర్ ఇన్‌చార్జిలను ప్రశ్నించారు. ఓపీఎంఎస్ ఎంతవరకు చేశారని రికార్డులను పరిశీలించారు. 1100 క్వింటాళ్లకే ఓపీఎంఎస్ కొట్టగా మిగతావి ఎందుకు కొట్టలేదని అడిగారు. వెంటనే ఓపీఎస్ చేయాలన్నారు. ట్రక్ షీట్లు తీసుకొచ్చి వెంటనే ఓపీఎంఎస్ కొడితేనే రైతులకు డబ్బులు పడతాయని సెంటర్ ఇన్‌చార్జికి సూచించారు. పెద్దకోడపాక పరిధిలో 2500 ఎకరాల్లో ధాన్యం పండిందని అందంతా ఎక్కడికి వెళ్లిందని అదనపు కలెక్టర్ ప్రశ్నించారు. దీంతో 61 మందికి టోకెన్లు ఇచ్చినట్లు చెప్పారు. తహసీల్దార్ సత్యనారాయణ ఉన్నారు.

కేడీసీసీ బ్యాంకు పాలకవర్గానికి అభినందనలు

గవర్నర్ దత్తాత్రేయను సన్మానిస్తున్న బ్యాంకు పాలకవర్గ సభ్యులు, ఉద్యోగులు

ఎల్కతుర్తి, నవంబర్ 26: జాతీయ ఉత్తమ సహకార సంఘంగా కరీంనగర్ కేంద్ర సహకార బ్యాంకు ఎంపికైంది. దేశంలో 352 డీసీసీబీల్లో ప్రతిభ చూపి 2023-24 సంవత్సరానికిగాను అత్యుత్తమ బ్యాంకుగా ఎన్నికైంది. 108 దేశాల సభ్యత్వం కలిగిన ఇంటర్నేషనల్ కో ఆపరేటివ్ అలయన్స్ ఆధ్వర్యంలో ఈనెల 27న న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరిగే అంతర్జాతీయ సహకార సదస్సులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేతులమీదుగా బ్యాంకు అధ్యక్షుడు కొండూరి రవీందర్‌రావు, పాలకవర్గ సభ్యులు అందుకోనున్నారు. ఢిల్లీ వెళ్లిన బ్యాంకు పాలకవర్గ సభ్యులు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను చండీఘఢ్ రాజ్‌భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. బ్యాంకు 9 ఏళ్లలో ఎనిమిదిసార్లు ఉత్తమ బ్యాంక్ అవార్డు అందుకున్నట్లు గవర్నర్‌కు వివరించారు. గవర్నర్ వారిని అభినందించి సన్మానించారు. బ్యాంకు అధ్యక్షుడు కొండూరి రవీందర్‌రావు, వైస్ చైర్మన్ పింగిళి రమేశ్, సీఈవో సత్యనారాయణరావు, పాలకవర్గ సభ్యులు ఉచ్చిడి మోహన్‌రెడ్డి, ముప్పాల రాంచందర్‌రావు, స్వామిరెడ్డి, నరేష్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, శ్రీనివాస్, కృష్ణప్రసాద్, రమేశ్‌రెడ్డి, కమలాకర్, తిరుపతిరెడ్డి, కోటి, సాగర్, గోపాల్‌రావు, సీఏ రమేశ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

పరకాల, నవంబర్ 26: ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు కీలకమని ఆర్డీవో నారాయణ అన్నారు. పరకాల డివిజన్ నోడల్ అధికారి, స్థానిక ఎంపీబీవో పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో ఓటరు ర్యాలీ చేపట్టారు. ఆర్డీవో మాట్లాడారు. ప్రిన్సిపాల్ బి.సంతోష్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మోరె అశోక్, ఎంపీవో ఇమ్మడి భాస్కర్, ఎలక్షన్ డీటీ సూర్యప్రకాశ్, సూదమల్ల భద్రయ్య పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

హనుమకొండ, నవంబర్ 26: ప్రతి మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖీ సెంటర్ అడ్మిన్ ఎస్.హైమావతి అన్నారు. మంగళవారం సుబేదారిలోని రెజో మెడికాన్ జూనియర్ కళాశాలలో సఖీ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, లెక్చరర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సఖీ సెంటర్ ముఖ్య ఉద్దేశం, అందించే సేవల గురించి వివరించారు. సఖీ సెంటర్ 24గంటలు పనిచేస్తుందని, ఏదైనా సమస్య ఉంటే 181 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేస్తే తక్షణ సహాయం, రక్షణ లభిస్తుందన్నారు. అలాగే 0870-2452112 నంబర్‌కు కూడా కాల్ చేయవచ్చన్నారు. సఖీ సెంటర్ కేస్ వర్కర్ హరిత, విద్యార్థులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్

ఐనవోలు, నవంబర్ 26: నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మామునూర్ ఏసీపీ తిరుపతి తెలిపారు. మండలంలోని గ్రేటర్ పరిధిలోని 44వ డివిజన్ సింగారంలో మంగళవారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. అనంతరం సమావేశంలో ఏసీపీ మాట్లాడారు. గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే జరిమానాతోపాటు జైలు శిక్ష ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్డన్ సెర్చ్‌లో రూ.10వేల విలువైన అక్రమ మద్యం, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

ఇద్దరిపై భూమి ఆక్రమణ కేసు

మడికొండ, నవంబర్ 26: ఇద్దరిపై భూ ఆక్రమణ కేసు మంగళవారం మడికొండ పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. టేకులగూడెంకు చెందిన తౌటిరెడ్డి విశ్వనాథరెడ్డికి చెందిన సర్వేనంబర్ 535/బిలో 31గుంటల భూమిలోని హద్దురాళ్లను అదే గ్రామానికి చెందిన తౌటిరెడ్డి సమ్మిరెడ్డి తన కొడుకు రాకేశ్‌రెడ్డి తొలగించాడు. గతంలోనూ ఇలాగే చేయగా పంచాయితీ నిర్వహించగా ఇంకోసారి చేయనని చెప్పాడు. ఈనెల 16న తండ్రి, కొడుకులు మళ్లీ హద్దురాళ్లను తొలగించారు. పెద్దమనుషుల వద్దకు పిలిపించినా రాకపోయేసరికి మంగళవారం పోలీసులను ఆశ్రయించారు. కాగా హద్దురాళ్లను తొలగించడంతో సుమారు రూ.20వేలు నష్టం జరిగిందని బాధిత విశ్వనాథరెడ్డి భార్య అరుణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కాగా, మడికొండలోని ఖండాలాదాబా సమీపంలోని సురేశ్ కిరాణంలో మడికొండ పోలీసులు గుట్కాలను పట్టుకున్నారు. షాపు నిర్వాహకుడు సురేశ్‌పై కేసు నమోదు చేసి, సుమారు రూ.15వేలు విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

ఆత్మకూరు, నవంబర్ 26: హైదరాబాద్‌లో డిసెంబర్ 1న జరిగే తెలంగాణ మాలల సింహగర్జనకు పెద్ద సంఖ్యలో తరలి విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణ చేసుకోవాలని తప్పుడు తీర్పులు ఇప్పించి, దళితులను విడగొట్టాలని చూస్తున్నారన్నారు. జిల్లా నాయకుడు వంగేటి రాజమౌళి, వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వంగేటి ప్రభాకర్, మండల కన్వీనర్ పసుల లక్ష్మీనారాయణ, కన్వీనర్ సిరిమిళ్ల రవీందర్, అశోక్, వంగేటి వేణు, నీరుకుళ్ల గ్రామ కన్వీనర్ న్యాతగాని వనమ్, తుప్పురి ప్రభాకర్, సారయ్య పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు

ఐనవోలు, నవంబర్ 26: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అప్పయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో మందుల నిల్వలను పరిశీలించారు. రిజిస్టర్‌లో ఉద్యోగులు, వైద్య సిబ్బంది సంతకాలను పరిశీలించారు. ఓపీ రిజిస్టర్‌ను చూశారు. ఆస్పత్రి అవరణను పరిశీలించి పలు సూచనలు చేశారు. కేజీబీవీ సందర్శించి ఉపాధ్యాయులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డాక్టర్ శ్రీనివాస్‌రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై సామూహిక సత్యనారాయణ వ్రతం

మడికొండ, నవంబర్ 26: మడికొండలోని మెట్టుగుట్టపై కార్తీక మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం సామూహిక రమా సహిత సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వ్రతంలో పాల్గొన్నారు. అలాగే ఏకాదశి సందర్భంగా రామకోటి స్థూపానికి అభిషేకం చేసి, రామకోటి రాసిన పత్రాలను స్థూపంలో నిక్షిప్తం చేశారు. సాయంత్రం ఆకాశ దీపోత్సవం, ప్రదోషకాల రుద్రాభిషేకం, రాజోపచార పూజలు, నక్షత్ర హారతి, పవళింపు సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఈవో శేషుభారతి, శివాలయం చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీదేవి, భూదేవి సమేత మహావిష్ణు కల్యాణం

కాజీపేట, నవంబర్ 26: కాజీపేట రైల్వే ఆలయ సముదాయంలోని హరిహర పుత్ర ధర్మశాస్త్ర ఆలయంలో 30వ మండల పూజల్లో మంగళవారం ఘనంగా శ్రీదేవి, భూదేవి సమేత మహావిష్ణు కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితుడు జాగర్లపుడి శ్రీనివాస్‌శర్మ, ఉడుతల శ్రీనివాసశర్మ మంత్రోచ్చారణలు, భాజాభయంత్రిల మధ్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. తిలకించేందుకు భక్తులు, అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ సెక్రటరీ బుర్ర జనార్ధన్ గౌడ్, బంగారు కుమారస్వామి, పిల్లల కుమారస్వామి, ఆవాల పురుషోత్తంరెడ్డి, పాక శ్రీనివాస్, వంగాల నలినీకాంత్, డేగల శ్రీధర్, పాము రాజేశ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ

- **సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేశ్**
- **కలెక్టరేట్ ఎదుట మహాధర్నా**

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు, కార్మికులు

హనుమకొండ, నవంబర్ 26: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేశ్, ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకుడు వల్లెపు ఉపేందర్ ఆరోపించారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట కార్మిక సంఘాల ఐక్య వేదిక సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. అంతకుముందు ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుంచి ర్యాలీగా హనుమకొండ కలెక్టరేట్‌కు కార్మికులు చేరుకున్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. లోపలికి వెళ్లేందుకు యత్నించిన రైతులు, కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సారంపల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేశ్, ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకుడు వల్లేపు ఉపేందర్ హాజరై మాట్లాడారు. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని, దేశంలోని అత్యధిక ధనవంతుల ఆదాయంపై సంపద టాక్స్ పెంచి విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు కేటాయించాలని డిమాండ్ చే